# నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందించాలని తెలిపారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 28 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 6





## విధులకు రాకున్నా...

# మస్టర్లా...?

2 లో..

- బయోమెట్రిక్ పక్కదారి పట్టించిన ఓ క్లర్క్
- 25 రోజులు విధులకు రాకున్న మస్టర్లు వేసుకున్న క్లర్క్!
- సాక్షాత్తు సింగరేణి జియం కార్యాలయంలో జరిగిన ఘటన
- సివిల్ విభాగంలో చోటుచేసుకున్న వైనం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- ఉద్యోగికి మెమో, బదిలీ

◆ ఇల్లెందు, ప్రజాజ్యోతి

అంతా నా ఇష్టం.. అంతా నా ఇష్టం.. ఏడపేడ ఏమి చేసిన అడిగేదేవ్వరూ అనే ఓ సినిమా పాట సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలోని సివిల్ విభాగంలో జరిగిన ఘటనను చూస్తే అర్ధమవుతుంది. సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన తీవ్రమైన చర్యలు తీసుకోవడం సర్వసాధారణం. కానీ కొంత మంది పట్ల వెనుకడుగు వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సంస్థలో పనిచేసే అధికారుల నుంచి కార్మికుడి వరకు నిబంధనలను అతిక్రమించిన, క్రమశిక్షణ పాటించకున్న చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సింగరేణి సంస్థలో పనిచేస్తూ నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించే వారి వాళ్ళ సంస్థకు నష్టం జరిగే ప్రమాదం లేకపోలేదు. ఇలా ఎంతోమంది కార్మికుల నుంచి అధికారుల వరకు చర్యలు తీసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ మధ్య కాలంలో క్రమశిక్షణ చర్యల విషయంలో కొంత పట్టువిడుపు తగ్గిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** మండలం పూబల్లి పంచాయతీలో పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరైన 83 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వెంటనే రూ. లక్షను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరితగతిన వీలైనంత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, అదేవిధంగా లబ్ధిదారులు సైతం ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తూ నాణ్యత పాటించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్, డి.శివ, బానోత్ శారదా, నరసింహారావు, ధనుంజయ్, చీమల బక్కయ్య, జోగ శ్రీకాంత్, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఏఈ డేవిడ్, సెక్రటరీ బాలకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దారులన్ని ఎల్కతుర్తి వైపే...

- బిఆర్ఎస్ పార్టీ భహిరంగ సభకు జనసమీకరణలో యువనేత వనమా రాఘవ
- వాడ వాడల్లో ఎగిరిన గులాబి జెండా..
- కార్యకర్తల్లో నయా జోష్..



**కొత్తగూడెం, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు ముగుస్తున్న సందర్భంగా బిఆర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన భహిరంగ సభకు భారీ జన సమీకరణ కోసం కొత్తగూడెం నియోజకవర్గం నుంచి మాజీ మంత్రీ వనమా వెంకటేశ్వరరావు తనయుడు వనమా రాఘవేందర్ రావు కృషి చేశారు. వేలాది మంది గులాబి శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున ప్రదర్శనగా బయలు దేరారు. మండుతున్న ఎండలను లెక్క చేయకుండా

మిగతా 2 లో...

## పాల్వంచ మున్సిపాలిటీలో...

# వృధాగా పోతున్న నీరు

- పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు
- ఫోన్లు చేసిన స్పందించని మున్సిపాలిటీ అధికారులు
- సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్ధం కాక సతమతమవుతున్న పాల్వంచ పట్టణ ప్రజలు
- కలెక్టర్ ఆదేశాలు పాల్వంచ మున్సిపాలిటీ అధికారులకు పట్టవా...



2 లో...

## దారులన్నీ ఎల్కతుర్తి వైపే..





(మొదటి పేజీ తరువాయి...)

మదినిండా గులాబి జెండా నింపుకుని వనవమా నాయాకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు పట్టణాలలో కార్యకర్తలు పెద్ద మొత్తంలో వనమా ఇంటికి చేరుకుని జై కేసిఆర్.. జై వనమా నినాదాలను మిన్నంటించారు. ముందుగా వనమా సతీమణీ వనమా పద్మావతి వీర తిలకం దిద్ది మహా ప్రదర్శనకు వెళ్లేందుకు శ్రీకారం చుట్టారు. వనమా రాఘవేందర్ రావు ఆధ్వర్యంలో బస్ లు, కార్లు బహిరంగ సభకు బయలు దేరాయి. రెట్టింపు ఉత్సాహంతో మాజీ మంత్రి వనమా కార్యకర్తలతో కలిసి కళకళతో స్వయంగా తానే నృత్యం చేస్తూ ప్రతీ ఒక్కరిని ఉత్సాహ పరిచారు. కొత్తగూడెం, పాల్వంచ పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసిన గులాబి పండుగ వాతావరణం నెలకొంది. మళ్లీ తిరిగి అధికారంలోకి రావాలని కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రజలు బి ఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు శ్రమించాలని పిలుపునిచ్చారు.

### రామవరంలో... మాజీ చైర్ పర్సన్ నేతృత్వంలో

రామవరం ప్రాంతంలో మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో కార్యకర్తలను సమీకరించి జరుగుతున్న భారీ భహిరంగ సభకు తరలించారు. వారం ముందునుంచే ఊరు వాడా కదిలి రావాలని ఇంటింటికి బొట్టు పెట్టి మహిళలను ఆహ్వానించారు. రామవరంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుడు ఎండి. హుస్సెన్ ఆధ్వర్యంలో తెలంగాణ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. రామవరంలో జెండాను ఆవిష్కరించి తెలంగాణ నినాదాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో 2 ఇంక్లెన్ బిఆర్ఎస్ నాయకులు తమ్మిశెట్టి అశోక్, శివప్రసాద్, ప్రభాకర్, మదుసుదన్ రావు, ప్రశాంత్, అన్వర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నాయకులు పైనం



**టేకులపల్లి,ఏప్రిల్27, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై చలించిన తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర సాధన కోసం 25 సంవత్సరాల క్రితం తెలంగాణ సాధనే లక్ష్యంగా చేసుకొని ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా పార్టీ అధిష్టానం పిలుపు మేరకు జెండా గద్దెలపై బీఆర్ఎస్ జెండా ఎగురవేశారు. నాయకులు ఆదివారం టేకులపల్లి మండలం నుంచి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా బయలుదేరిన పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బోడ బాలునాయక్, బానోత్ రామ, చీమల సత్యనారాయణ, జాలాది అప్పారావు, భూక్య లాలు, బానోత్ వీరు, భూక్య బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు రాకున్నా మస్టర్లా...?

**ఇల్లెందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** అంతా నా ఇష్టం.. అంతా నా ఇష్టం.. ఏడపేడ ఏమి చేసిన అడిగేదెవ్వరూ అనే ఓ సినిమా పాట సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలోని సివిల్ విభాగంలో జరిగిన ఘటనను చూస్తే అర్ధమవుతుంది. సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన తీవ్రమైన చర్యలు తీసుకోవడం సర్వసాధారణం. కానీ కొంత మంది పట్ల వెనుకడుగు వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సంస్థలో పనిచేసే అధికారుల నుంచి కార్మికుడి వరకు నిబంధనలను అతిక్రమించిన, క్రమశిక్షణ పాటించకున్న చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సింగరేణి సంస్థలో పనిచేస్తూ నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించే వారి వాళ్ళ సంస్థకు నష్టం జరిగే ప్రమాదం లేకపోలేదు. ఇలా ఎంతోమంది కార్మికుల నుంచి అధికారుల వరకు చర్యలు తీసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ మధ్య కాలంలో క్రమశిక్షణ చర్యల విషయంలో కొంత పట్టువిడుపు తగ్గిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లెందు సింగరేణి జియం కార్యాలయంలోని సివిల్ విభాగంలో పనిచేసే ఓ క్లర్క్ విధులకు రాకుండా మస్టర్లు వేసుకోవడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అధికారులు పేర్కొనడం గమనార్హం. సివిల్ విభాగంలో పని చేసే ఓ క్లర్క్ 25 రోజులు విధులకు హాజరు కాకున్నా హాజరైనట్లు మస్టర్లు వేసుకోవడం జరిగిందని, బయోమెట్రిక్ విధానం ఉన్నప్పటికీ బయోమెట్రిక్ ను సైతం పక్క దారి పట్టించి మరీ మస్టర్లను నమోదు చేసుకున్నట్లు సమాచారం. సింగరేణి ఇల్లెందు ఏరియాలోని గనులు, విభాగాలను మానిటరింగ్ చేసే ఏరియా జియం కార్యాలయంలోనే మస్టర్ల అవకతవకలు ఆలస్యంగా వెలుగులోకి రావడం విశేషం. సింగరేణిలో పని సమయం, కార్మికుల పక్కా మస్టర్ లకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో మ్యానువల్ గా ఉదయం వచ్చిన సమయం, సాయంత్రం వెళ్లే సమయం (ఇన్, అవుట్) మస్టర్ చెప్పాల్సి ఉండేది. కానీ బయోమెట్రిక్ విధానాన్ని తీసుకొచ్చినప్పటి నుంచి మ్యానువల్ ను తొలగించారు. ఇంత పక్కాగా సింగరేణి చేస్తున్నప్పటికీ జియం కార్యాలయం సివిల్ విభాగంలో పనిచేసే ఓ క్లర్క్ విధులకు హాజరు కాకుండానే హాజరైనట్లు మస్టర్లను వేసుకోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సివిల్ విభాగంలో అధికారు లు ఎక్కువగా ఫీల్డ్ పైకి వెళ్లడం వల్ల ఆ విభాగంలో పర్యవేక్షణ లేకపోవడంతో క్లర్క్ ఏకంగా 25 రోజులు విధులకు హాజరు కాకుండా హాజరైనట్లు మస్టర్లు వేసుకొని మరి పక్కాగా వేతనం తీసుకున్నట్లు తెలు స్తుంది. పూర్తి స్థాయిలో నిఘా కెమెరాలతో కట్టుదిట్టమైన సెక్యూరిటీతో జియం కార్యాలయం నడవడం జరుగుతుంది. పైగా ఏరియా మొత్తాన్ని మానిటరింగ్ చేసే అధికారులు ఉండే విభాగాల్లోనే ఇలాంటి అవకతవకలు జరుగుతున్నాయంటే అసలు ఏమి జరుగుతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇలా మస్టర్ల వ్యవహారం ఓ అధికారి తనిఖీలలో బహిర్గతం కావడంతో సదరు క్లర్క్ కు నోటీసు ఇచ్చి వేరే విభాగానికి బదిలీ చేశారు.

### వేతనాన్ని రికవరీ చేస్తాం...

- **జీవి. మోహన్ రావు, డిజియం (పర్సనల్) ఇల్లెందు ఏరియా**

జియం కార్యాలయంలోని సివిల్ విభాగంలో పనిచేసే క్లర్క్ విధులకు రాకుండా మస్టర్లు అవకతవకలు వాస్తవమేనని, ఆ వేతనాన్ని రికవరీ చేస్తాం. 25 రోజులు పాటు విధులకు రాకున్న మస్టర్లు వేసినట్లు గుర్తించాం. సంబంధిత క్లర్క్ కు నోటీసు జారీ చేయడంతో పాటు బదిలీ చేయడం జరిగింది. మరల ఇలాంటి ఘటనలు రాకుండా చర్యలు తీసుకుంటాం.

## పాల్వంచ మున్సిపాలిటీలో వృధాగా పోతున్న నీరు

**పాల్వంచ, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** పాల్వంచ మున్సిపాలిటీలో పలుచోట్ల పైపులైన్లు పలిగి నీరు వృధాగా పోతున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం సమాచారం ఇవ్వడానికి ప్రజలు ఫోన్లు చేసినా మున్సిపాలిటీ అధికారులు కనీసం ఫోన్లు లిఫ్ట్ చేయని పరిస్థితి నెలకొంది. అసలే ఎండాకాలం,ఎండలు మండుతున్నాయి. నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నప్పటికీ కనీసం మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంపై పాల్వంచ పట్టణ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీలోని కొన్ని కాలనీలో ఇంకా అరకొరగా వారానికి ఒకసారి మంచినీళ్లు ఇస్తున్న పరిస్థితి ఉన్నప్పటికీ.రోడ్లపై మాత్రం నీళ్లు ఏరులై వృధా పోతున్నా,అటువైపుగా చూడలేనంత బిజీ అయిపోయారు మున్సిపాలిటీ అధికారులు.మరోపక్క పైపు పలిగి డ్రైనేజి నీళ్లు వస్తున్నాయని వనమా కాలనీ నుండి జయమ్మ కాలనీ మధ్యలో మంచినీళ్ల పైపు పగిలి నీటి కలుషితం అవుతుందని.రోగాల బారిన పడుతున్నామని.గత రెండు నెలలక్రితం.ఆ కాలనీ ప్రజలు మున్సిపాలిటీ ఏఈ ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం పట్టించు కున్న పాపను పోలేదని అంటున్నారు.ఎందుకింత నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారు అర్థం కాని పరిస్థితి నెలకొందిని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.పట్టణాలు పల్లెల్లో నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నేర్తనట్లుగా వ్యవహరిస్తున్నారని.ప్రజలు బహుటంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి పట్టణం లోని పలు ప్రాంతాలలో పైపులు పలిగి వృధాగా పోతున్న నీటిని అరికట్టాలని ప్రజలకు మంచినీటిని అందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## లారీలో పట్టుబడిన 30 కేజీల గంజాయి..

- **లారీతో పాటు,ముగ్గురు వ్యక్తుల అరెస్ట్**




**బూర్గంపహాడ్,ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలోని ఐటిసి పార్కింగ్ యార్డ్ లో లారీలో 30 కేజీల గంజాయిని హై దరాబాద్ కు చెందిన ఎస్ టి ఎఫ్ బి టీ మ్ ఎక్సైజ్ పోలీసులు ఆదివారం స్వా ధీనం చేసుకున్నారు.ఐటిసి పేపర్ మి ల్లు కోసం అవసరమైన ముడి సరుకు కర్రను తీసుకు వస్తున్న లారీ డ్రైవర్ శివ ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకొ స్తున్న అర్జున్ ఎక్కించుకొని లక్ష్మీపురం తీసుకువచ్చాడు.ఈ సమాచారం అందుకున్న హైదరాబాద్ ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై నాగరాజు మిగతా సభ్యులు కలిసి ఐటిసి పార్కింగ్ యార్డులో నిలిచి ఉన్న లారీని తనిఖీలు చేయగా అందులో 30 కేజీల గంజాయి పట్టుబ డినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. డ్రైవర్ శివ తో పాటు గంజ్ ఒరిస్సా కు చెందినటువంటి అర్జున్ గంజాయి వ్యాపారి కలిసి పలుమార్లు ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకువచ్చి భద్రా చలంలో అమ్మకాలు చేపట్టినట్లు విచారణలో నిందితులు వెల్లడించా రు.ఎప్పటి లాగానే ఈసారి కూడా తీసుకువచ్చినటువంటి గంజాయిని ఎస్టిఎఫ్ పోలీసులు పట్టుకోవడంతో గంజాయి అక్రమ రవాణా దారుల గుట్టురట్టు అయింది.పట్టుకున్న గం జాయి విలువ రూ.15 లక్షలు, సీజ్ చేసినటువంటి లారీ విలువ 20 లక్షలు ఉంటుందని,డ్రైవర్ శివ గంజాయిని తీసుకొచ్చిన అర్జున్ మరో వ్యక్తి ప్రహ్లాదును గంజాయిని,లారీని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్సై బాలరాజు తెలిపా రు.గంజాయి పట్టుకున్నటువెంటి ఎస్టి ఎఫ్ బీ టీం ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి, బీ టీం ఇంచార్జ్ ప్రదీప్ రావులు అభినందించారు.

# పార్టీయే ప్రాణంగా జీవించిన మడెం లక్ష్మి

- నిజాయితీ, నిబద్ధత గల ప్రజా ప్రతినిధి
- మడెం లక్ష్మి సంతాప సభలో వక్తలు



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో పార్టీయే ప్రాణంగా పనిచేసిన ధన్యజీవి మడెం లక్ష్మి అని, గ్రామపంచాయతీ పాలకమండలిలో నిజాయితీ, నిబద్ధత గల వార్డు మెంబర్ గా ప్రజాప్రతినిధి బాధ్యతలు నిర్వర్తించిన మడెం లక్ష్మి మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు అన్నారు. మడెం లక్ష్మి సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా లక్ష్మి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ మడెం లక్ష్మి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారిని అన్నారు. అమరవీరులు కుంజ బుజ్జి,సున్నం రాజయ్య, ఆవుల నాగమయ్య, పాయం సీతమ్మల బాటలోనే కడవరకు సాగుతానని అనేక సందర్భాల్లో ఆమె తెలిపిందని అన్నారు. సిపిఎం వార్డ్ మెంబర్గా 13వ వార్డు అభివృద్ధిలో ఎనలేని కృషి చేశారని గ్రామ పంచాయతీ పాలకమండలి సమావేశాల సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారని అన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ తన స్వగ్రామంలో పల్లూరులో ఉంటూ గత మూడు రోజుల క్రితం భద్రాచలం వచ్చి వడ దెబ్బతో మృతి చెందిందని, ఇంటిలో ఎవరూ లేకపోవడంతో రెండు రోజుల తర్వాత తన ఇంటి నుండి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు పార్టీ నాయకత్వానికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చి ఆమె మృతదేహాన్ని స్వగ్రామంకు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. తుది శ్వాస వరకు నీతి, నిజాయితీగా నమ్ముకున్న సిద్ధాంతం కోసం పనిచేసిన లక్ష్మి స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు సీనియర్ నాయకులు బీబీజీ తిలక్, ఎన్ వి ఎస్ నారాయణ, పట్టణ కమిటీ సభ్యులు యు. జ్యోతి, కుంజ శ్రీనివాస్, డి రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్, కొలగాని రమేష్, కనక శ్రీ, కాపుల దుర్గారావు, సత్యవతి, సీత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మెడల్ అందుకున్న మిరియాల




**ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** లయన్స్ ఇంటర్నేషనల్ 320 హెచ్ మెడల్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ దిల్ షుక్ నగర్ చార్టెడ్ ప్రెసిడెంట్, రీజియన్ చైర్ పర్సన్, ఇల్లందుకు చెందిన లయన్. మిరియాల చంద్రమోహన్ కు ఆదివారం ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్. బాబురావు శామీర్ పేట్ లోని పుష్ప గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్. బాబురావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ దిల్ షుక్ నగర్ రీజియన్ చైర్ పర్సన్ లయన్. మిరియాల చంద్రమోహన్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన చేసే సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో చంద్రమోహన్ మరెన్నో సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ లయన్. సునీల్ కుమార్, లయన్. మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

- ఎఐటియుసి కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య

**ఇల్లెందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** గుర్తింపు సంఘంగా సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తున్నామని ఎఐటియుసి కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక జెకె ఓసిలో జరిగిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డైరెక్టర్, చైర్మన్ స్థాయిలో జరిగిన సమావేశంలో అనేక డిమాండ్లు పెట్టి చర్చించిన మూలానా జనరల్ మజ్దూర్ లను జనరల్ అసిస్టెంట్ లుగా మార్చుటకు ఉత్తర్వులు జారీ చేయించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో మెరిట్ స్కాలర్ షిప్ రూ.10 వేల నుండి రూ. 16 వేలకు పెంపు, కనీస అర్హత 2 వేల ర్యాంకు నుండి 8 వేల ర్యాంకు వరకు ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్ తదితర కోర్సుల ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికుల, అధికారుల పిల్లలకు ఇప్పటివరకు ఇస్తున్న వార్షిక స్కాలర్ షిప్ మొత్తాన్ని పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కార్మికుల పిల్లలను ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి, ప్రోత్సహించడానికి 1998లో ఈ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. 2000 లోపు ర్యాంకు సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే వర్తింపజేసినట్లు పేర్కొన్నారు. అన్ని ఏరియాల నుండి అర్హులు ఉండి దరఖాస్తులు స్వీకరించి, సదరు విద్యార్థి చదివే కోర్సు పూర్తయ్యేంతవరకు ఏడాదికి రూ. 6వేల చొప్పున స్కాలర్ షిప్ ను కంపెనీ ప్రతి ఏడాది అందిస్తూ వచ్చిందన్నారు. ఎంసెట్ ప్రవేశ పరీక్షల్లో 8 వేల ర్యాంకు వరకు సాధించిన వారికి వారి కోర్సు పూర్తయ్యేంత వరకు ఏడాదికి రూ. 16వేల చొప్పున స్కాలర్ షిప్ గా సంస్థ చెల్లిస్తుందన్నారు. కార్మికుల సోంత ఇంటి కళ నేరవేర్చే దిశగా చర్చలు చేస్తున్నామని, పేర్క్స్ పై ఇంకంటాక్స్ రియంబర్స్మెంట్ చేయించే విధంగా మాట్లాడుతూన్నామని తెలిపారు. సింగరేణి జారీ చేసిన ఉత్తర్వులలో ఎఐటియుసి గుర్తింపు సంఘం చర్చించిన పిదప ఉత్తర్వులు జారీచేస్తున్నామని లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు జారీ చేస్తే ఐఎన్టీయుసి నాయకులు మా నాయకుడు మా సంఘం సాధించామని తప్పుడు ప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎఐటియుసిపై తప్పుడు విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. అంతకు ముందు కాశ్మీర్ పహల్గాం జిల్లాలో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన అమరులకు 2 నిమిషాలు మౌనం వహించి కార్మికులు నివాళులర్పించారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, ఫిట్ కార్యదర్శులు నూనె శ్రీనివాస్, జయరాజ్, బానొత్ బాలాజీ, బొల్లేద్దుల శ్రీనివాస్, తిరుమల రావు, చిక్కా శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్, పైడిరాజు, తురాయి సతీష్ కుమార్, నాదేండ్ల శ్రీనివాస్ రెడ్డి, వాంకుడోత్ రమేష్, రేమేష్ సింగ్, ఓరెం శ్రీనివాస్, సత్యరాజ్, షకీల్, వేంగల రవి తదితరులు పాల్గొన్నారు.




## ఏఐటియుసి పోరాటాలతోని కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్




**ఇల్లెందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్ వస్తుందని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె. సారయ్య అన్నారు. ఆదివారం విఠల్ రావు భవన్ నందు జరిగిన సింగరేణి కాంటాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొమరయ్య నాయకత్వంలో సింగరేణిలో పనిచేస్తున్న 10000 మంది కాంట్రాక్ట్ కార్మికులను ఏఐటియుసి పోరాటాల ఫలితంగానే సింగరేణి ఉద్యోగుల గుర్తించారన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించామని, కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి వైద్యశాలలో చికిత్స అందే విధంగా జీవోను సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఇప్పించామని తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా సింగరేణి క్యాంటీన్ లో అల్పాహారం అందే విధంగా సింగరేణి యాజమాన్యంతో గుర్తింపు సంఘం మాట్లాడుతుందని పేర్కొన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో కాంట్రాక్టు కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ నిధులను జమ చేయలేదని ఆ విషయాన్ని సింగరేణి జియం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కోల్ ఇండియాలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే సమాన పనికి సమాన వేతనం అందిస్తున్నారని, సింగరేణిలో అందించడం లేదని ఈ విషయంపై ఏఐటీయూసీ నిత్యం పోరాటం చేస్తూనే ఉందని స్పష్టం చేశారు. పోరాటాల ఫలితంగానే కార్మికుల హక్కులను సాధించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఏటియుసి బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, ఏఐటియుసి ఉపాధ్యక్షులు రాజారాం, ఏఐటీయూసీ నాయకులు అజ్మీర కిషోర్, ఉప్పలయ్య, విజయ్ కుమార్, స్వరూప, సోమమ్మ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుని ఇంట్లో షార్ట్ సర్క్యూట్

- సుమారుగా 5 లక్షలకు పైగా ఆస్థి నష్టం







**ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని 21 పిట్ సమీపంలోని దొంగ చింతల గ్రామంలో సింగరేణి కార్మికుడు అజ్మీర కిషోర్ ఇంట్లో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ ఘటనలో ఇంట్లోని గృహపకరణాలు, వస్తువులు అగ్నికి అహుతి అయ్యాయి. ఇంట్లో ఏసీ వల్లనే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగినట్లు, దగ్ధమైన ఆస్థి విలువ సుమారుగా రూ. 5 లక్షలు ఉంటుందని అజ్మీర కిషోర్ తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ఇల్లెందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** పట్టణంలోని జేబీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలలో 20 సంవత్సరాల క్రితం ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను, చేసిన అల్లరిని గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం విద్యార్థులు నేడు వివిధ హోదాలలో ఎదిగిన తీరుతో తాము ఎంతో సంతోషంగా ఉన్నామన్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరి తామందరిని ఆహ్వానించడం మంచి సాంప్రదాయమని భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు రఫీ, రమ, ప్రసాద్, నారాయణ, క్రీస్టఫర్, సత్యజిత్, అనంతలక్ష్మి, అన్నపూర్ణ, రాంబాబు, శ్రీహరి, వీరయ్య, అన్నపూర్ణ, వీరయ్య, శ్రీహరి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# భద్రాచలంలో కిడ్నీ రోగులకు ఉచిత వైద్య సేవలు

- శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ ఆరోగ్యశ్రీ లో కిడ్నీ శస్త్ర చికిత్సలు

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణానికి చెందిన డాక్టర్ అది మోహన్ రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీనివాస నర్సింగ్ హెూమ్ కి ఆరోగ్యశ్రీ ద్వారా జిల్లా ప్రజలకు కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని మొట్టమొదటిసారిగా ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం లో డాక్టర్ ఆది మోహన్ రావు నిర్వహిస్తున్న శ్రీ శ్రీనివాస నర్సింగ్ హెూమ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత కిడ్నీ, మూత్రశాయ వ్యాధులు, కిడ్నీ సంబంధిత వైద్య నిపుణులు డాక్టర్ హరీష్ చల్ల నేతృత్వంలో ఉచిత ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందేందుకు ఖమ్మం, హైదరాబాద్ వంటి సుదీర్ఘ ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిన పరిస్థితి, ఈ నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని వైద్య సేవలందించాలనే లక్ష్యంతో భద్రాచలం పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక గల డాక్టర్ ఆది మోహన్ రావు నిర్వహిస్తున్న శ్రీ శ్రీనివాస నర్సింగ్ హెూమ్ లో ఉచిత కిడ్నీ సంబంధిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రధానంగా కిడ్నీ,మూత్రశయ రాళ్లకు, ఆపరేషన్లు ప్రోస్టేట్ గ్రంధి వాపు మూత్ర నాళాలు మూసుకుపోవడం మూత్రాశయ క్యాన్సర్ తోపాటు, మగవారిలో సంతనోత్పత్తి సమస్య గలవారికి సెల్ ఆపరేషన్ తదితర కిడ్నీ సంబంధిత ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా పొందే అవకాశం ప్రజలకు లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కిడ్నీ బాధితులు ఉచిత వైద్య సేవలు కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో కూడా కచ్చితంగా కిడ్నీ ఉచిత వైద్య సేవలు కావాలని ఇప్పటికే శ్రీ శ్రీనివాస నర్సింగ్ హెూమ్ లో అందుతున్న ఆరోగ్య శ్రీ సేవలలో భాగంగా కిడ్నీ సంబంధిత వ్యాధులకు కూడా అనుమతిని పొందటం జరిగిందని, ఈ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులో తీసుకు రావాలని లక్ష్యంతో అంబేద్కర్ సెంటర్ లొ మీమ్స్ ఆసుపత్రి నెలకొల్పి గుండె నరాలు సంబంధిత ప్రత్యేక వైద్య నిపుణులు సైతం అందుబాటులో ఉంచామని, వీటితోపాటు జనరల్ మెడిసి



న్, ఆర్థోపెడిక్, గ్యాస్ట్రో సేవలను కూడా మీమ్స్ ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. శ్రీ శ్రీనివాస నర్సింగ్ హెూమ్ ఆరోగ్యశ్రీ సేవలలో అదనంగా కిడ్నీ వైద్య సేవలు కూడా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉద్యోగ విరమణ చేయనున్న జియంలకు సన్మానం




**ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో జియం (యంపి), జియం (యంయస్) గా విధులు నిర్వహిస్తూ ఈ నెలలో పదవి విరమణ చేయనున్న మల్లెల సుబ్బారావు, టి. సురేష్ బాబు లను ఆదివారం జియం కార్యాలయం నందు జియం వీసం. కృష్ణయ్య, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా జియం మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖ సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం రామస్వామి, ఏజియం (ఐఈడీ) గిరిధర్ రావు, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, కెఓసి పిఓ. గోవిందరావు, జెకె ఓసీ పిఓ కృష్ణ మోహన్, డిజియం (పర్సనల్) జీవి. మోహనరావు, డీజియం (సివిల్) రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ



**భద్రాచలం, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన కాలనీవాసులు కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. కాలనీలోని శాంతి గణపతి ఆలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు అక్కడి నుంచి మళ్లీ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శత్రుదేశాలకు సద్బుద్ధి కలగాలని, హింధూధర్మం వర్ధిల్లాలని, ఉగ్రవాదం సమూలంగా నశించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ర్యాలీ నిర్వహించారు. కాలనీవాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలు



**భద్రాచలం , ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ ఎంత అవసరమో అందరికీ తెలిసిందే. గ్రామ, పట్టణాల్లో నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి తగు చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నది. అయితే క్షేత్ర స్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం తో విద్యుత్ దుర్వినియోగం అవుతోంది. ఆన్ ఆఫ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వేలాది రూపాయలు వృథా అవుతున్నాయి. మరోవైపు గ్రామపంచాయితీ పై వేల రూపాయలు అదనపు భారం పడుతోంది. భద్రా చల పట్టణంలోని రాజుపేట కాలనీ వద్ద పట్టపగలు వీధి దీపాలువెలుగుతున్న వాటిని పట్టించుకునేవారు కరువయ్యారు .ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి ఆఫ్ ఆన్ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలనీ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఏకలవ్యలో సీటు సాధించిన అవంతిక



**టేకులపల్లి, ఏప్రిల్ 27,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలంలోని వాగొడ్డు తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న గుగులోత్ అవంతిక ఎకలవ్య ప్రవేశ పరీక్ష ఫలితాలలో టేకులపల్లి మండలం బద్దు తండాలోని ఏకలవ్య లో ఆరో తరగతి లో సీటు సాధించింది .. తమ కూతురికి ఏకలవ్యలో సీటు రావడం ఆనందంగా ఉందని అవంతిక తల్లిదండ్రులు రామచందర్, సోనీ లు తెలిపారు.

## భీమపాక పెంటమ్మ మృతికి సంతాపం తెలిపిన సిపిఎం నాయకులు



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** సిపిఎం సీనియర్ నాయకులు అమర జీవి భీమపాక రాములు సతీమణి భీమపాక పెంటమ్మ వయోభారంతో మృతి చెందడంతో ఆమె భౌతికకాయాన్ని సిపిఎం పట్టణ నాయకులు సందర్శించి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కమిటీ పెంటమ్మ మృతికి తీవ్ర సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ళ లీలావతి, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



**ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ ఇల్లందులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బుగ్గ వాగు బ్రిడ్జి వరకు ర్యాలీ చేపట్టి ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, నియోజకవర్గ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మండల నాయకులు, ఇందిరమ్మ కమిటీ, మహిళా నాయకులు, యువజన నాయకులు, మైనార్టీ నాయకులు, ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రి నుంచి ఎల్కతుర్తి సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**భద్రాచలం, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు భద్రాచలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. తొలుత భద్రాచలంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పార్టీ దిమ్మెల వద్ద జెండాలను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. అనంతరం పార్టీ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులు, ప్రత్యేక వాహనాల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్, మండల కన్వీనర్ ఆకోజు సునీల్కుమార్ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మార్కెట్ యార్డు నుంచి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో భద్రాచలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం

- పండంటి బిడ్డకు జన్మనిచ్చిన శైలజ



**టేకులపల్లి,ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** మండలంలోని గంగారం గ్రామానికి చెందిన కొర్స శైలజ108లో ప్రసవించి పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. వివరాలిలా ఉన్నాయి. టేకులపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన కోర్సా శైలజ పురిటి నొప్పులు ఎక్కువగా రావడంతో 108 అంబులెన్స్ కి సమాచారం అందించడంతో ఆళ్లపల్లి మండలానికి చెందిన 108 సిబ్బంది హుటా హుటిన గంగారం గ్రామానికి చేరుకొని గర్భిణీ స్త్రీని 108 అంబులెన్స్‌లోఎక్కించుకొని ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో పురిటి నొప్పులు ఎక్కువ గా కావడంతో అది గమనించిన ఈఎంటి భాగ్యమ్మ , ఈ ఆర్ సిపి డాక్టర్ శ్రీకాంత్ సలహా మేరకు మార్గమధ్యలోనే 108 లో డెలివరీ చేయడం జరిగింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉండడంతో వారిని ఎంసిఎచ్ రామవరం హాస్పటల్లో అడ్మిట్ చేయడం జరిగిందని పైలెట్ సునీల్ కుమార్ తెలిపారు.



# వేసవిలో శాకాహారంతోనే... ఆరోగ్యం

- కాయగూరల్లోనే ఎన్నో పోషకాలు
- చలువ చేసే ఆహారం భుజించాలి
- వేపుళ్లకు స్వస్తి పలకాలి

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

**రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగు తోంది. 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మండుటెండలకు అందరూ హడలెత్తిపోతున్నారు. భానుడి ప్రతాపానికి కాలు బయట పెట్టాలంటేనే భయంతో వణికిపోతున్నారు. ఎండల దెబ్బకు ఇంట్లో ఉన్నా సరే నీరసంతో అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడు కునేందుకు పలు జాగ్రత్తలు తీసుకో వాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. ముఖ్యంగా ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా అనారో గ్యానికి గురి కావాల్సి వస్తుంది. అందుకే వేసవికా లంలో వీలైనంత వరకు తాజా కూరగాయలతో చేసిన వంటలను ఆరగిస్తేనే మంచిది.**

వేసవికాలంలో ఆహార అలవాట్లలో కొన్ని మార్పులు చేసుకోవడం మంచిది. వేపుళ్లకు దూరంగా ఉండటంతో పాటు మాంసాహారాన్ని తగ్గిస్తే మంచిది. వేసవిలో ఒంటికి వేడి చేసే ఆహార పదార్థాలు కాకుండా చలువ చేసే ఆహారం భుజించడం అన్నివిధాలా ఎంతో మేలు. శాకాహారమే అన్నివిధాలుగా మేలు చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. కాయగూరల్లో ఎన్నో విలువైన పోషకాలు ఉంటాయి. విటమిన్లతో కూడిన ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మినరల్స్, విటమిన్స్, కార్బోహైడ్రేట్స్ అన్నీ ఉన్న సంతులిత పోషకాహారం దివ్య ఔషధంగా ఒంటికి పనిచేస్తుంది. ఏ విట మిన్ కోసం క్యారెట్, బీ విటమిన్ కోసం సోయాబీన్స్, సీ విటమిన్ కోసం టమాట, డీ విటమిన్ కోసం వెన్న, ఈ విటమిన్ కోసం ఆకుపచ్చని కూరగాయలు, కే విటమిన్ కోసం బంగాళాదుంపలు తీసుకోవడం మంచిది. టమాట, వంకాయ, దోసకాయ, బీర, బెండ, దొండ, మునగ వంటి తదితర కూరగాయల్లో ఎన్నో విలువైన పోషకాలు ఉంటాయి.

## రోగ నిరోధక శక్తిని పెంచే టమాట..



ఒంట్లో రోగనిరోధక శక్తిని పెంచే గుణం టమాటాలకు ఉంది. శరీరం లోని విష పదార్ధాలను టమాట తొలగిస్తుంది. చక్కెర వ్యాధికి (బాధప డేవారికి టమాటాలు మేలు చేస్తాయి. టమాటాలతో స్థూల కాయం కూడా తగ్గుతుంది. ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యాన్ని తగ్గిస్తాయి. వీటి రసం తాగితే శరీర కాంతి కూడా పెరుగుతుంది.

## కొలెస్ట్రాల్ తగ్గించే వంకాయలు



కొలెస్ట్రాలతో బాధపడేవారి వంకాయలు ఎంతో మేలు చేస్తాయి. ఇవి తినడం వల్ల శరీరానికి పోషక పదార్థాలు అందుతాయి.యాంటీ డయాబెటిక్గా కూడా పనిచేస్తాయి. వంకాయలను ఎంతో ఇష్టంగా భుజిస్తారు

## క్యారెట్ తింటే కామెర్లు మాయం



రోజూ ఓ క్యారెట్ తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. క్యారెట్లో సోడియం, క్లోరిన్, ఐరన్ తో పాటు విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అతిసార నయమవుతుంది. కామెర్లు కూడా తగ్గ తాయి. క్యారెట్ జ్యూస్ తాగితే మలబద్ధకం తొలగుతుంది. కంటి చూపునకు కూడా మేలు చేస్తుంది. శరీరానికి నిగారింపునిస్తుంది.

## బీట్ రూట్ తో ఎంతో మేలు



బీట్ రూట్ రసంలో ఒక స్పూన్ నిమ్మ రసం కలుపుకొని తీసుకుంటే కామెర్లు, వాంతులు, వికారం, అతిసారం వంటి వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. శరీరంలో రక్త వృద్ధిని కూడా పెంచుతుంది. వేసవిలో ప్రతి రోజూ బీట్రూట్ రసం తాగితో ఆరోగ్యానికి ఎంతో మంచిది.

## దోసకాయ..



దోసకాయతో కూడిన ఆహారం ఒంటికి చలువ చేయడమే కాకుండా జీర్ణక్రియకు. సంబంధించిన వ్యాధు లను నివారిస్తుంది. కడుపు నొప్పి, పొట్ట ఉబ్బరం లాంటి తదితర వ్యాదు లను సైతం దూరం చేస్తుంది.

## షుగర్ వ్యాధిగ్రస్తులకు కాకర ఔషధం



అతిసార ప్రభావాన్ని తగ్గిస్తాయి .దీని రసం వల్ల కలరా లాంటి వ్యాధులు దరి చేరవు .కాకరకాయలు తింటే చక్కర శాతం తగ్గుతుంది .రోగ నిరోధక శక్తిని పెంచుతాయి .ఇవే కాకుండా ఇతర కూరగాయలు సైతం శరీరానికి కావాల్సిన ఎన్నో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అంది స్తాయి. వేసవిలో ఆరోగ్యంగా ఉండా లంటే శాకాహారం తీసుకో వడం ఎంతో మేలంటున్నారు వైద్యులు.

# కేటీపీఎస్ 6వ దశ నిర్మాణం కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలి

- కే.టీ.పీ.ఎస్ మొండి వైఖరి విడనాడాలి.
- 450 మంది కార్మికుల ఆవేదన
- గత 33 రోజులుగా నిరాహార దిక్షలు చేస్తున్నా
- నేటికీ స్పందించని జెన్ కో,యాజమాన్యం
- అధికారుల నిర్లక్ష్యం వల్లే మా బతుకులు దుర్భరంగా మారాయి
- న్యాయం చేయాలనీ డిమాండ్ లేని పక్షం లో ఉద్యమం ఉధృతం చేస్తామంటున్న నిర్మాణం కార్మికులు



**పాల్వంచ, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** పాల్వంచ కేటీపీఎస్ 6వ దశ నిర్మాణం కార్మికులను వెంటనే ఉద్యోగ అవకాశం కల్పించి న్యాయం చేయాలనీ గత 33 రోజులుగా కేటీపీస్ ప్లాంట్ గేటు ముందు అంబేద్కర్ కూడలిలో నిరాహార దిక్షలు చేపట్టారు. పలు యూనియన్ నాయకులు,కార్మిక సంఘ నాయకులు వారికీ మద్దతుగా నిలుస్తున్నాయి.నేటికీ జెన్ కో యాజమాన్యం స్పందించక పోవడం బాధాకారం.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మీడియా తో మాట్లాడుతూ 2008 లో 6దశ నిర్మాణం పునాది వేసిన దగ్గరనుండి కేటీపీఎస్ పూర్తయి 2011 సిఓడి చేసి విజయవంతంగా ప్రారంభించి 2013 వరకు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేశామని అర్ధంతరంగా తీసివేయడంతో రోడ్డున పడ్డామని ఆవేదన చెందారు.కేటీపీఎస్ ఎఫెక్ట్ ఏరియాలో ఉంటూ ఉపాధి కోల్పోయి భార్య బిడ్డలను సాకలేక,దుర్భరమైన జీవితాలు నేటికీ గడుపుతున్నామని అన్నారు.జాబులు వస్తాయని, మా జీవితాలలో వెలుగులు నిండుతాయని ఎంతో ఆశతో ఎదురు చూసిన మమ్ములను అర్ధాంతరంగా తీసివేయడం ఎంతవరకు సబబు అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నామన్నారు.కే.టీ.పీ.ఎస్ఎఫెక్టెడ్ ఏరియాలో నివాసం ఉంటున్న తమకు ఉపాధి కల్పించాలని ఆ నాడు ఆందోళనకు దిగామనీ అన్నారు. ట్రైబల్స్ మైన తమకు ఉపాధి కల్పించాలని ఐటీడీఏ పిఓ కు తమగొడును వినిపించామని అన్నారు.వారు స్పందించి.వెంటనే అప్పటి సి.ఈ కి ఏ కంపినిలో ఎంత మంది పనిచేసారో వారి వివరాలను తెలపాలని నిజంగా పని చేసి ఉపాధిని కోల్పోయిన వారిని గ్రామ సభలు నిర్వహించి అసలైన లబ్ధిదారులను గుర్తించి,వారికీ ఉపాధి కల్పించాలని ఆదేశాలు జరి చేసారని అన్నారు. కే.టీ.పీ ఎస్ యాజమాన్యం గ్రామసభలు నిర్వహించి పనిచేసిన వారిని పక్కన పెట్టి ముడుపులు చెల్లించిన వారికే పట్టం కట్టారని వాపోయారు.అక్కడ కూడా అవకతవకలు జరిగి అసలైన లబ్ధిదారులను గుర్తించడంలో కోట్ల రూపాయలు చేతులు మారాయని అన్నారు.కష్టపడి పని చేసిన కొందరికి మాత్రమే ఉపాధి కల్పించి మాకు మాత్రం అన్యాయం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.రాజకీయ పలుకుబడి,ఆర్థిక బలం తో కొందరు అక్రమం గాచొరబడి జాబులు తెచ్చుకొని ఈరోజు రాజ్య మేలు తున్నారని ఆవేదన చెందారు.ఈ నేపథ్యంలో ఏమి చేయాలో దిక్కుతోచక హ్యూమన్ రైట్స్ కమిషన్ ని ఆశ్రయించామని అన్నారు.వారికీ మా సమస్యలతో కూడిన వినతిని అందచేశామని వారు వెంటనే అప్పటి హెచ్ ఆర్ డైరెక్టర్ కు ఆదేశాలు జరిచేయగా 7వదశ లో వారికి ఉపాధి కల్పిస్తామని కచ్చితమైన హామీ ఇచ్చి మోసం చేసారని వారు అన్నారు. కే.టీ.పీ.ఎస్7వ దశ నిర్మాణం పూర్తిఐ సిఓడి ట్రయిల్ రన్ చేయడం కోసం జెన్కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్ రావు వచ్చిన తరుణంలో ఉపాధి కల్పించాలని ఆందోళన చేశామని అన్నారు. ఉపాధి కోల్పోయిన మాకు మీడియా సాక్షిగా కాలిగా వున్న చోట తప్పని సరిగా ఉపాధి కల్పిస్తామని కచ్చితమైన హామీ ఇచ్చి మాట దాటవేశారని అన్నారు నేటికీ ఉపాధి లేకపోవడంతో మరల దిక్షలు చేస్తున్నామని అన్నారు.తమకు న్యాయం జరిగేంత వరకు దిక్ష విరమించేది లేదని ఈ సందర్భంగా ప్రభుత్వం ను డిమాండ్ చేసారు.ఇప్పటికైనా జెన్కో యాజమాన్యం. ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించి వారి న్యాయ మైన సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో మాకు న్యాయం జరుగుతుందనే ఆశ తో దీక్ష చేస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు.

# జీతాల పెంపుకై నిరసన

- సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీ..!
- ఎన్ని ప్రభుత్వాలుమారినా కార్మికుల జీతాల ఊసే ఏది.?
- మేడేలోపు కార్మికుల జీతాలు పెంచాలి.
- సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న కార్మిక జేఏసీ నాయకులు



**టేకులపల్లి, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా టేకులపల్లి హైటెక్ కాలనీ కాంటాక్ట్ కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద కార్మిక సంఘాల జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, కుడుదుల వీరన్న భానోత్ రాంసింగ్, జరుపుల సుందర్, పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి లాభాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకుంటున్నాయన్నారు. రెండుసార్లు పర్మినెంట్ కార్మికుల జీతాలు పెంచుకున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తుండడం వల్లనే, లాభాలు వస్తున్నాయని అన్నారు. ఈలాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అన్నారు కనీస వేతనాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో నయా పైస జీతం పెంచలేదన్నారు. ఎన్నో హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చి 17 నెలలు దాటిన కార్మికుల వేతనాలు పెంచకపోవడం గర్హనీయమన్నారు. కార్మికుల జీతాలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ అవసరం లేదన్నారు ముఖ్యమంత్రి నోటి మాటే సింగరేణి యాజమాన్యం కార్మికులకు జీతాలు చెల్లిస్తుందన్నారు. ఇప్పటికైనా మే డే కానుకగా కార్మికుల జీతాలు పెంచిన జీవోను విడుదల చేయాలని వారు కోరారు. లేని యెడల సింగరేణిలో మరొక్కసారి కాంట్రాక్టు కార్మికులు పోరుబాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. ఈనెల 30న కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు ఉదయం నిరసన దీక్ష, తోపాటు సాయంత్రం నాలుగు గంటలకు మహా ధర్నా కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.ఈ ధర్నాలో ప్రతి కాంట్రాక్టు కార్మికులు పాల్గొని తమ వేతనాలు పెంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నరసింహారావు మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, ఏనుటి నాగయ్య బ్రాంచి కార్యదర్శి గుగులోత్ మధార్, శివయ్య,ప్రసాద్ ఎర్రమ్మ షేక్,బాబు,సోమయ్య,షఫీ, మౌనిక, కౌసల్య,సూర్య, రవి,బాలు, పాల్గొన్నారు .

# కర్రెగుట్టను చుట్టుముట్టిన సైనిక బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలి

- కక్షపూరితంగా ఆదివాసీలపై హత్యాకాండను ఆపాలి
- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ



**టేకులపల్లి,ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** గత మూడు రోజులుగా ములుగు ప్రాంతంలో 200 కిలోమీటర్ల విస్తరించి ఉన్న కర్రెగుట్టను 20 వేల సైనిక బలగాలు చుట్టుముట్టి జల్లెడ పడుతున్నారని ఇది అంత దౌర్భాగ్యమైన పనికిమాలిన పని ఇంకోటి లేదని వారు ఆరోపించారు. కక్షపూరితంగానే ఆదివాసీ మావోయిస్టులను పదులసంఖ్యలో బూటకపు ఎన్కౌంటర్ల పేరున చంపివేస్తున్నారని వారు ఆరోపించారు. కర్రెగుట్ట పరిసర ప్రాంతాల్లో భయానక పరిస్థితులు అలుముకుంటున్నాయని వారు ఆరోపించారు. తక్షణమే కర్రెగుట్టను మోహరించిన సైనిక బలగాలు వెనక్కి రావాలనివారు డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రజలపై, మావోయిస్టులపై దాడులను ఆపాలని ప్రజాప్రయోజనాలు దేశ ప్రయోజనాల రీత్యా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో వెంటనే శాంతి చర్చలు జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం టేకులపల్లి లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసి ప్రజల హత్యాకాండను సాగిస్తున్న ఆపరేషన్ కగారు ను నిలిపివేయాలని, శాంతి చర్చలకు వస్తామని ప్రకటనలు చేస్తున్న మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపడం చట్టవిరుద్ధమని వారు అన్నారు. కార్పొరేట్ శక్తుల కోసం అడవులను తాకట్టు పెట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను సాకుగా చూపించి అడవిని నమ్ముకొని బతుకుతున్న ఆదివాసీలను అడవుల రక్షణకు పోరాడు తున్న ఆదివాసులకు తోడుగా ఉన్న వారిని నక్సల్స్ పేరుతో ఎన్కౌంటర్లు చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా శాంతి చర్చలకు వస్తామని ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం లెక్కచేయని తనంగా దాడులు చేస్తూ ఎన్కౌంటర్లు చేయడం మంచి పద్ధతి కాదని వారు వారన్నారు. ఇప్పటివరకు కర్రెగుట్ట ఎన్కౌంటర్లో 50 మంది మరణించారని వార్తలు వస్తున్నాయని తక్షణమే కాల్పులను నిలిపివేయాలని 300 మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతుందని వారిని వెంటనే కోర్టులో హాజరు పరచాలని వారు డిమాండ్ చేశారు.ఈ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక వైఖరిని ప్రజలు,ప్రజాస్వామికవాదులు, మేధావులు ,బుద్ధిజీవులు ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ , మండల కార్యదర్శి తోటకూరి సతీష్. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బిచ్చ, ఐఎఫ్టియు నాయకులు బోడ మంచా, మేకల వినోదు ,ఆటో వర్కర్ సీనియర్ నాయకులు సురేష్, మజ్ను, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.